డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు..

జూబ్లీహిల్స్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై బుధవారం వెంకటగిరిలోని గౌతమ్ విద్యానికేతన్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోషల్‌మీడియావల్ల ఎదురవుతున్న చెడు పరిణామాలు, సైబర్ మోసాలపై ఎస్ఐ రమ వివరించారు. ఈవ్ టీజింగ్, డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని, జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.- బంజారాహిల్స్

నిమ్స్‌ను సందర్శించిన ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ బృందం

నిమ్స్‌లో అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకుంటున్న బృందం

ఖైరతాబాద్ : నిమ్స్ దవాఖానను నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ) బృందం బుధవారం సందర్శించింది. ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అతుల్ కొత్వాల్, నేషనల్ హెల్త్ మిషన్ ఉత్తరాఖాండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి ఎస్. బదూరియ, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఆశీమా బృందం నిమ్స్‌లోని డయాలసిస్, మెడికల్ ఆంకాలజీ తదితర విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పేదలకు అందిస్తున్న ఆధునిక వైద్య చికిత్సలు, పరిశోధనలపై నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గడువు తక్కువ.. పెరిగిన లక్ష్యం

- ఆస్తిపన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్..
- ఈ ఏడాది రూ.140 కోట్ల లక్ష్యం..
- ఇప్పటి వరకు వసూలైంది 18.95 కోట్లు
- మార్చి 31తో ముగియనున్న గడువు

జూబ్లీహిల్స్,జనవరి 8 : యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఆస్తి పన్ను వసూలును జీహెచ్ఎంసీ అధికారులు వేగిరం చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని మించిన నేపథ్యంలో ఈ ఏడాది కూడా వందశాతం ఆస్తి పన్ను వసూలుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ ఏడాది టార్గెట్ చేరేందుకు అధికారులు కృతనిశ్చయంతో ఉండగా భారీ లక్ష్యాన్ని చేరుకునేందుకు సిబ్బంది కసరత్తు చేస్తున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 2023-24 లో రూ. 33 కోట్లుగా ఉన్న ఆస్తిపన్ను లక్ష్యం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.140 కోట్లకు పెరిగిన విషయం తెలిసిందే. ఆస్తిపన్ను ప్రతి ఏడాది 25 శాతం మాత్రమే పెరగాల్సి ఉండగా ఈ ఏడాది 120 శాతానికి పెరిగిపోయింది. ఆస్తిపన్ను చెల్లింపు గడువు మార్చి 31 తో ముగియ నుండగా భారీ లక్ష్యాన్ని చేరేందుకు అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, రహ్మత్‌నగర్. బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో ఆస్తిపన్ను వసూలుకు 9 డాకెట్‌లు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు రూ.18.95 కోట్లు వసూలైనట్లు అధికారులు తెలిపారు.

యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయం

బకాయిదారులకు రెడ్ నోటీసులు..

ఆస్తిపన్ను బకాయిదారులకు అధికారులు డిమాండ్ నోటీసులు జారీ చేస్తున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 36,661 మంది ఆస్తిపన్ను చెల్లింపుదారులున్నారు. వీరిలో ఇప్పటికీ ఆస్తిపన్ను చెల్లించాల్సిన వారు 13,400 మందికి పైగా ఉన్నారు. జీహెచ్ఎంసీ ప్రతి ఏడాది ఏప్రిల్ నెలలో ఎర్లీ బర్డ్ ఆఫర్ అమలుచేసి 5 శాతం రిబేటుతో ఆస్తిపన్ను వసూలుకు శ్రీకారం చుడుతారు. ఆ తరువాత మే, జూన్, జూలై నెలల్లో సాధారణ ఆస్తి పన్ను వసూలు చేస్తారు. జూలై 31 వరకు చెల్లించని వారికి ఆరు నెలల ఆస్తిపన్నుపై 2 శాతం వడ్డీ వేస్తారు. రెండవ అర్ధభాగం ఆస్తి పన్ను డిసెంబర్ 31 వరకు కూడా చెల్లించని వారికి జనవరి 1 నుంచి మొత్తం ఆస్తి పన్నుపై 2 శాతం వడ్డీ జమ చేస్తుంటారు. అయితే డిసెంబర్ 31 వరకు ఆస్తిపన్ను చెల్లించని వారిని డిఫాల్టర్స్‌గా పరిగణించి జనవరి నుంచి డిమాండ్ నోటీసులు జారీ చేస్తున్నారు.

సకాలంలో చెల్లించాలి

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి సిబ్బందికి సహకరించాలి. ఈ ఏడాది ఆస్తి పన్నుతో పాటు పాత బకాయిలు చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటాం. నోటీసులు జారీ చేసిన 15 రోజుల్లో స్పందించకపోతే ఆస్తులు జప్తు చేస్తాం. ఆలస్యంగా చెల్లించిన వారిపై అదనపు వడ్డీ భారం పడుతుంది.
జాకియా సుల్తానా, -డీసీ

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో బుధవారం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పంపిణీ చేశారు. 395 మందికి షాదీ ముబారక్,482 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి,బోయ రమేష్,సయ్యద్ ముజమీల్ అహ్మద్,మహేష్,మతిన్ తదితరులు పాల్గొన్నారు. - బండ్లగూడ,జనవరి 8

పరిశుభ్రత పనులు చేపట్టండి

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని వెంటనే అక్కడ పారిశుద్ధ్య పనులు చేపట్టి శుభ్రం చేయాలని బుధవారం కమిషనర్ శరత్‌చంద్రను కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్(నదీమ్),హఫీజ్‌ఖాన్,కుతుబుద్దీన్,హమీద్,జాఫర్ ఉన్నారు.- బండ్లగూడ

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. - బండ్లగూడ,జనవరి 8

అసమానతలు లేని సమాజం కోసం కృషి చేయాలి

హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ కుమార్

హిమాయత్‌నగర్,జనవరి8: అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎస్. నిర్మల్ కుమార్ అన్నారు.రాజ్యాంగ పరమైన పదవిలో ఉండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు,విద్య,వైద్యం,నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్లు పాటించకపోవడం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై మూడు రోజుల పాటు జరిగిన ఏఐడీఆర్ఎం మహాసభలో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. దేశంలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు రాజ్యాంగంను పరిరక్షించుకునేందుకు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల నరసింహ,ఏఐడీఆర్ఎం జాతీయ కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యేసు రత్నం, ఉపాధ్యక్షుడు కె.సహదేవ్,కోశాధికారి ఆరుట్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాను మరణించినా...

ఖైరతాబాద్, జనవరి 8 : తాను మరణించినా పలువురికి జీవనదానం చేశాడు. జీవన్‌దాన్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌కు చెందిన ఎ. మోహన్ బాబు (44) ఎనిమిది నెలలుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయనకు డయాలసిస్ కొనసాగుతున్నది. ఈ నెల 2న ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా, 7న బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా అందుకు అంగీకరించారు. ఆయన శరీరం నుంచి కాలేయం, రెండు కార్నియాలను సేకరించినట్లు డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపారు.

ఎ. మోహన్ బాబు (ఫైల్)

నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలి

నారాయణగూడలోని బీజేఆర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు నియామకపు పత్రాలను అందజేస్తున్న విజయ్‌కుమార్

హిమాయత్‌నగర్,జనవరి 8: పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పర్చుకుంటే కెరీర్‌లో అత్యుత్తమ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని బీజేఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు.హెచ్ఆర్‌హెచ్, నెట్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో బుధవారం నారాయణగూడలోని బీజేఆర్ డిగ్రీ కాలేజీ ఆవరణలో జరిగిన జాబ్ మేళాకు స్పందన లభించింది. పలు కంపెనీల ప్రతినిధులు విచ్చేసి అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ జాబ్‌మేళాతో పాటు సివిల్ సర్వీస్ పరీక్షలకు సైతం ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ హెచ్. నర్సింలు,చంద్రకళ,డాక్టర్ రాపోలు శ్రీనివాస్,గిరిధర్,సీవీఎల్ నారాయణ పాల్గొన్నారు.

సంక్రాంతిలోపు ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సంక్రాంతిలోపు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా ఆదేశించారు. బుధవారం యూసుఫ్‌గూడలోని సర్కిల్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ డీపీఓ వెంకట కిషన్‌రావు, ఏఎంసీ కమల్, ఇన్‌చార్జి ఏఎంసీ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. - జూబ్లీహిల్స్,జనవరి 8

ఇందిరమ్మ ఇండ్లు..అర్హులకు అందాలి

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా సర్వే చేపట్టాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రహ్మత్‌నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమావేశం నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి ఇంటికెళ్లి పరిశీలించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. - జూబ్లీహిల్స్

ఓటరు జాబితాపై అవగాహన ఉండాలి

ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ నాయకులకు పూర్తి అవగాహన ఉండాలని ఈఆర్వో,జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితా-2025 ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో బుధవారం యూసుఫ్‌గూడలోని సర్కిల్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశమయ్యారు. -జూబ్లీహిల్స్,జనవరి 8

ఐఐఎంసీలో నేడు, రేపు డిజిటల్ ఇన్నోవేషన్ జాతీయ సదస్సు

ఖైరతాబాద్, జనవరి 8 : కళలు, సామాజిక శాస్త్రాలు, పరిశోధన, సాంకేతికతలో డిజిటల్ ఆవిష్కరణలపై లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కళాశాలలో నేడు, రేపు జాతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ ఓ ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా పరిశోధకుల అనేక పత్రాల సమర్పణలు ఉంటాయని, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై డిజిట్ మీడియా ప్రభావం, సామాజిక శాస్త్ర పరిశోధనలో బిగ్ డేటా పాత్ర తదితర అంశాలపై చర్చలు నిర్వహిస్తారని తెలిపారు. పేదరికం, సమకాలిన సామాజిక సమస్యలను పరిష్కరించడానికి మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, వర్చువల్ రియాలిటీ తదితర డిజిటల్ సాధనాలు ఎలా ఉపయోపడుతాయి అనే అంశాలపై ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

గ్రంథాలయ గది స్వాధీనం

ఖైరతాబాద్: ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న గ్రంథాలయం గదిని బుధవారం ఆ శాఖ స్వాధీనం చేసుకుంది. కొన్ని సంవత్సరాలుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న గ్రంథాలయానికి సంబంధించిన గదిని ఉత్సవ కమిటీ వినియోగించుకుంటున్నది. గ్రంథాలయం పెచ్చులూడి పోతున్నాయని, నిర్వహణ సరిగా ఉండడం లేదని, స్థలం సరిపోవడం లేదని చైర్మన్ కె. ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పి. పద్మజలకు ఫిర్యాదులు అందా యి. దీంతో వెంటనే ఉత్సవ కమిటీ ఆధీనంలో ఉన్న గదిని స్వాధీనం చేసుకొని అక్కడ న్యూస్‌పేపర్ రీడింగ్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని చైర్మన్ ఆదేశించారు.

ప్రతి వార్డు అభివృద్ధికి కృషి

- మణికొండ మున్సిపాలిటీలో రూ.5 కోట్ల 6లక్షలతో అభివృద్ధి పనులు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, జనవరి 8 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి వార్డు సంపూర్ణ అభివృద్ధి పర్చేందుకు శక్తివంచనలేకుండా పాటుపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7,8,12,13 వార్డుల్లో రూ.5కోట్ల 6 లక్షల నిధులతో పార్కులు, కమ్యూనిటీహాళ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం తదితర అభివృద్ధి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. 5వ వార్డులోని ఫ్రెండ్స్ కాలనీ ప్రధాన రహదారి వద్ద రూ.50లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.6వ వార్డులో హెచ్ఆర్‌సీ అలిజాపూర్‌లో సెంట్రల్ లైటింగ్ సిస్టం నుంచి ప్రారంభించారు. 7వ వార్డులోని వెంకటేశ్వరకాలనీలో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని, అదే వార్డులో బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. 9వ వార్డులోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని పార్కు-1 అభివృద్ధి కోసం రూ.కోటి 4 లక్షల నిధులతో పనులకు శంకుస్థాపన చేశారు. 12వ వార్డులో పరిధిలోని బీఆర్‌సీ మల్లన్న ఆలయం వద్ద నుంచి అశోకా లివియానో అపార్టుమెంటు వరకు అక్కడ నుంచి బీఆర్‌సీ బీరప్ప దేవాలయం నుంచి ల్యాంకోహిల్స్ సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్స్‌ను ఆయన ప్రారంభించారు. 13వ వార్డులోని పోచమ్మకాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన అనంతరం లక్ష్మీనగర్‌కాలనీలోని బట్టర్ ప్లై పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు శక్తివంచనలేకుండా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డీఈ సాయి సాయిశివ, ఏఈ సంజయ్, మేనేజర్ శ్రీధర్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్,కౌన్సిలర్లు మీనా ముత్యాలు, లక్ష్మీనారాయణ, పద్మా రావు, శ్రీకాంత్‌స్వామి, శ్వేత రవికాంత్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీశ్రీ, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌కాలనీలో బట్టర్ ప్లై పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

PUBLIC NOTICE

This is to inform the general Public that my client Mr. Hari Kishan Lal Heerekar S/o Heera Lal Heerekar, Date of Birth13th June,1987, Occ: Attorney, R/o 3950 Huron Avenue, Culver City, California,U.S.A 90232., bearing Passport Number. B9548060, has accepted Islam, Shadah on 15th October of 2018 and practicing Islam since then. If anyone has any objection on his Islam, Shadah they may put forth their objections within 7 days to below mentioned address.
Date: 08-01-2025

MD.SHUJATH ALI, Advocate, H.No.5-226/C, Bhavaninagar, X-Road, Jadcherla Village & Mandal, Mahabubnagar District Pin509301. CellNo.9703232541

బృందావన్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 8: ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడై రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుందని, సీసీ రోడ్లు అధ్వానంగా మారి ప్రయాణించేందుకు వీలు లేకుండాపోతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని, మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని వివరించారు. వెంటనే అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జి.పాండుయాదవ్, రావుల భాస్కర్, రవి, శివరా జ్, మల్లి కార్జున్, మంజునాథ్, మల్లేష్, దత్తు, శ్రీనివాస్, సూర్యకాంత్, రమేష్, తలారి చిన్న, ఎల్.వి.రెడ్డి, అనిల్, శంకర్‌రెడ్డి, జయదేవ్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

బండ్లగూడ,జనవరి 8 : అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్‌కు చెందిన అరుణ్ కుమార్(21)కు ఇరవై రోజుల క్రితం వివాహం అయ్యింది.ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండటంతో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్‌గూడలో నివాసం ఉంటున్నారు.మంగళవారం భార్య ఉద్యోగానికి వెళ్లగా అరుణ్‌కుమార్ ఇంట్లో ఉన్నాడు. భార్య సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సరికి అరుణ్‌కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.స్థానికులతో కలిసి ఆమె వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్
(లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోదీ స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాఫ్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, మురుగ్లన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
లోన్ నం. PHR000805364465లో 1. శ్రీ గొండ సురేష్ మరియు 2. శ్రీమతి గొండ శివనంద నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో 18.09.2024 నాటికి బకాయిలు రూ. 58,17,744.00 (యాభై ఎనిమిది లక్షల పదిహేడు వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)ను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై 24.10.2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అవసరమైన వివరాల కొరకు జతచేసిన వేలం షెడ్యూల్‌ను చూడగలరు:

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవైనా వుంటే)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 46,45,080/- (నలభై ఆరు లక్షల నలభై ఐదు వేల ఎనభై రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 4,64,580/- (నాలుగు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల ఎనభై రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున తెలంగాణ వద్ద చెల్లింపబడేలా DD/PO ద్వారా. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున సికింద్రాబాద్ వద్ద చెల్లింపబడేలా DD/PO ద్వారా.
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానాతో బిడ్లు/టెండరు దాఖలుకు ఆఖరి తేది, సమయం మరియు ప్రదేశం	Ms ఫాతిమా షేక్ (అధీకృత అధికారి) శ్రీ PLV ఆచారి (కలెక్షన్ మేనేజర్) గారికి అడ్రస్ చేసి, తెలంగాణ యాక్సిస్ బ్యాంక్-RAC, # 5-2-183/184, 3వ అంతస్తు, మోదీ స్క్వేర్, రాణీగంజ్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003 వద్ద చెల్లించబడేలా యాక్సి